# 0102 — C

Total No. of Questions—**16**

Total No. of Printed Pages—**4**

**Regd. No.**

## Part II

# TELUGU, Paper - I

## (Second Language)

*Time : 3 Hours]* *[Max. Marks : 100*

గమనిక: ప్రశ్న పత్రము ప్రకారము సమాధానములను వరుసక్రమంలో రాయాలి.

**I.** ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. 1×6=6

(1) బహుధన ధాన్య ................ దుర్గముల్.

(2) నోచిన తల్లిదండ్రికి ................ కరుణాపయోనిధీ.

**II.** ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి **20** పంక్తులలో సమాధానము రాయండి. 1×6=6

(1) యయాతి దేవయానిల వివాహఘట్టాన్ని వర్ణించండి.

(2) రామప్ప పాఠ్యభాగ సారాంశాన్ని వివరించండి.

**III.** ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి **20** పంక్తులలో జవాబు రాయండి. 1×6=6

(1) జీవితచరిత్రల ఆవశ్యకతను తెలుపండి.

(2) ఒడ్డిరాజు సోదరులు నేర్చుకున్న విద్యలను తెలపండి.

**IV.** ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి **20** పంక్తులలో సమాధానము రాయండి. 2×4=8

(1) ఖైదీ మల్లయ్య దుఃఖం వెనుక ఉన్న పరిస్థితులను తెల్పండి.

(2) 'పండుగబట్టలు'లో కథానాయకుని మనోగతాన్ని విశదీకరించండి.

(3) పొట్లపల్లి రామారావు జీవితం, రచనలు పేర్కొనండి.

(4) 'జై జవాన్' పాఠ్య సారాంశాన్ని రాయండి.

**V.** ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2×3=6

(1) మంచివాడీతడెగ్గులు మానరమ్మ.

(2) నెలతుక తలబ్రాలు పోసె నేర్పుదలిర్పన్.

(3) వర్షధారలతో నేసిన లక్షతానుల దుప్పటి కదా చెరువు.

(4) మోహపాశముల్దరుగని వారికేమిగతి.

www.eenadupratibha.net

**VI.** ఈ క్రింది వానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలను రాయండి. 2×3=6

(1) శ్రీకృష్ణుని గురించి గోపికలు యశోదతో ఏమని చెప్పారు?

(2) ప్రభుత్వానికి మేలుచేసే ఉద్యోగుల విషయంలో రాజు ఏ విధంగా వ్యవహరించాలో వివరించండి.

(3) రామప్ప పాఠం రాసిన సందర్భం ఏమిటి?

(4) కవి ఏయే అంశాల ప్రేరణతో 'జలగీతం' రాశాడు?

**VII.** ఈ క్రింది వాటిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలను రాయండి. 2×3=6

(1) వ్యవసాయరంగానికి సుమిత్రాదేవి చేసిన సేవలు వివరించండి.

(2) భగత్‌సింగ్ తన తండ్రికి రాసిన లేఖలో ఏముంది?

(3) మానవుని అనుభూతుల్లో నవ్వు ఎట్లాంటిది?

(4) గడియారం రామకృష్ణ శర్మ అలంపూరు క్షేత్రాన్ని ఏ విధంగా ప్రశంసించాడు?

**VIII.** ఈ క్రింది వానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (పాఠ్యాంశకవులు/రచయితలు.) 2×3=6

(1) నన్నయ రచనలను తెల్పండి.

(2) కంచర్ల గోపన్నను గురించి రాయండి.

(3) డా. రుక్నుద్దీన్‌ని పరిచయం చేయండి.

(4) సురవరం ప్రతాపరెడ్డి జీవన రేఖల్ని విపులీకరించండి.

**IX.** ఈ క్రింది వానిలో **ఐదింటికి** ఏకపద/వాక్య సమాధానాలు రాయండి. 5×1=5

(1) రాజ పురోహితుడు ఎలా ఉండాలి?

(2) పోతన రచనలను పేర్కొనండి.

(3) అత్తవారింటికి వెళ్ళేముందు దేవయానికి తోడుగా ఎవరు వెళ్ళారు?

(4) కంచర్ల గోపన్న మేనమామలు ఎవరు?

(5) వెలపాటి రామారెడ్డి రాసిన చరిత్ర గ్రంథం ఏమిటి?

(6) అలల పోగుల అల్లిక దేనితో ఏర్పడింది?

(7) దాశరథీ శతకం ఎవరు రచించారు?

(8) 'భాగవతం' అంటే ఏమిటి?

**X.** ఈ క్రింది వాటిలో **ఐదింటికి** ఏకపద/వాక్య సమాధానాలు రాయండి. 5×1=5

(1) సురవరం ప్రతాపరెడ్డిగారి జన్మస్థలం ఏది?

(2) 'స్వర్ణకమలాలు' కథా సంపుటికి లభించిన పురస్కారాలు ఏవి?

(3) ఖవ్వాలీ సంగీతం ప్రత్యేకత ఏమిటి?



www.eenadupratibha.net

(4) బిరుదురాజు రామరాజు పరిశోధన గ్రంథం పేరు ఏమిటి?

(5) వేయిస్తంభాల గుడిని ఎవరు నిర్మించారు?

(6) రస సంఖ్యలో హాస్యం ఎన్నవది?

(7) 'మోహినీ విలాసం' నాటకాన్ని రాసిందెవరు?

(8) డా. రుక్నుద్దీన్ పరిశోధనాగ్రంథం ఏది?

**XI.** క్రింది వానిలో **ఒకదానికి** సమాధానం రాయండి. 1×5=5

(1) మీ క్షేమ సమాచారాన్ని తెలియచేస్తూ తల్లిదండ్రులకు లేఖ రాయండి.

(2) రెవెన్యూ ఆఫీసులో ఉద్యోగానికి దరఖాస్తు చేస్తూ లేఖను రాయండి.

**XII.** ఈ క్రింది పదాలలో **నాల్గింటిని** విడదీసి సంధి పేరు, సూత్రం రాయండి. 4×3=12

(1) రాజాన్వయ.

(2) నరేంద్రోత్తమ.

(3) శతైక.

(4) ఉండుమను.

(5) ఏమిసేయించునో.

(6) స్వాగతింప.

(7) వేణొకడు.

(8) అదేమి.

**XIII.** ఈ క్రింది పదాలలో **నాల్గింటికి** విగ్రహ వాక్యాలను రాసి, సమాసాల పేర్లను రాయండి. 4×2=8

(1) మంజులవాణి.

(2) ముజ్జగములు.

(3) వరధనం.

(4) అమలిన ప్రేమ.

(5) పుట్టుభోగి.

(6) శుక యోగి.

(7) మూకాంధులు.

(8) అసాధ్యము.

**XIV.** ఈ క్రింది అంశాలలో ఒక దానిని గురించి వ్యాసం రాయండి. 1×5=5

(1) పర్యావరణ పరిరక్షణ.

(2) యువతపై ప్రసార సాధనాల ప్రభావం.

(3) పండుగలు-ప్రాముఖ్యం.



www.eenadupratibha.net

**XV.** ఈ క్రింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోనికి అనువదించండి. 5×1=5

(1) Love your village.

(2) There are many rivers in our country.

(3) Character is the greatest wealth.

(4) Never try to board a running bus.

(5) We should respect our elders.

**XVI.** ఈ క్రింది వ్యాసాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5×1=5

రుబాయీ ఉర్దూ కవిత. రుబాయీ అనేమాట అరబ్బీ భాషాపదం. దీనిలో నాలుగు పాదాలుంటాయి. అన్ని పాదాలు సమాన మాత్రలతో ఉంటాయి. మూడవ పాదానికి మినహా మిగతా పాదాలకు అంత్యప్రాస ఉంటుంది. ప్రపంచ కవితా చరిత్రలో అత్యంత ప్రతిభామూర్తుల్లో ఒకరైన ఉమర్‌ఖయ్యాం పారసీలో గొప్ప రుబాయీలను రాశాడు. రుబాయీలను రాసిన కవులు మన దగ్గర కూడా ఉన్నారు. ప్రసిద్ధ ఉర్దూ కవి అమ్జద్ హైదరాబాదీ. వీరిలో అమ్జద్ సాబ్. రుబాయీలు మహాకవి దాశరథిని అమితంగా ఆకట్టుకున్నాయి. దాశరథి అమ్జాద్ హైదరాబాదీ వద్దకు వెళ్ళి రుబాయీల రచనా శిల్పాన్ని విడమరచి తెలుసుకున్నారు. 'తెలుగులో రుబాయీ ప్రక్రియను మొదట ప్రవేశపెట్టింది నేనే' అన్నారు దాశరథి. వారు ఎన్నో మధురమైన రుబాయీలను రాశారు. ఎక్కడో పుట్టిన రుబాయీకి ఇక్కడ స్థానికత ముద్రను అద్దిన ప్రతిభామూర్తి దాశరథి.

ప్రశ్నలు:

(1) రుబాయీలో ఎన్ని పాదాలుంటాయి?

(2) రుబాయీ అనే మాట ఏ భాషకు చెందినది?

(3) ఫారసిలో అద్భుతమైన రుబాయీలు రాసిన దెవరు?

(4) హైదరాబాద్‌లో రుబాయీ రాసిన వారిలో ప్రసిద్ధుడెవరు?

(5) తెలుగులో రుబాయీలకు ఆద్యుడు ఎవరు?

www.eenadupratibha.net